నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
గురువారం | నవంబర్ 23 2023 | www.navatelangana.com



కాంగ్రెస్ అంటేనే దళారుల రాజ్యం

3500 తండాలను గ్రామపంచాయతీలుగా మార్చాం





- తలరాతలను మార్చే వజ్రాయుధం ఓటు
- ఆంధ్ర పాలకులతో 58 ఏండ్లు బాధలు పడ్డాం
- పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు
- తాండూరులో రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు
- తాండూరులో రాజకీయ కుట్రలను భగ్నం చేయాలి
- తాండూరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

కాంగ్రెస్ అంటేనే దళారుల రాజ్యం అని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ కేంద్రంలో ఎన్నికల సందర్భంగా విలియం గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో తలరాతలు మార్చేది వజ్రాయుధం లాంటిది ఓటు అన్నారు. ఎన్నికల్లో ఓటు హక్కుతో ప్రజలు మంచి నాయకులను ఎంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉన్న పైలట్ రోహిత్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు సచ్చేది లేదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని సంక్షేమ కార్యక్రమాలను పేదోడి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతులకు రైతుబంధు, రైతు బీమా ఇవ్వడం దుబారా అని కాంగ్రెస్ మాజీ టీపీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ అంటున్నారని ప్రజలకు తెలిపారు. ఇప్పుడు ఉన్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిలు రైతు బంధు ఎత్తేయాలని, 24 గంటల విద్యుత్ అవసరం లేదని మూడు గంటలు ఇస్తే సరిపోతుందని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని విమర్శించారు. ధరణిని ఎత్తివేస్తే మళ్లీ దళారీ వ్యవస్థ

మిగతా2లో...

ఓట్లు మనవి..సీట్లు వాళ్లకా ?



- బీసీ బిడ్డను ఆదరించి భూస్వాములను తరుముదాం
- ఎంతకాలం మోసపోదాం..ఎర్రజెండాను గెలిపిద్దాం
- భూ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలి
- ఉధృతంగా సాగుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్య ప్రచారం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

నూటికి 90శాంగా ఉన్న ఓట్లు మనవి, సీట్లు వాళ్లకా, బీసీ బిడ్డను ఆదరించి భూస్వాములను తరుముదామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. ఎంతకాలం మోసపోదామని ఎర్రజెండాను గెలిపించుకొని హక్కులు కాపాడుకుందామని నినదించారు. ప్రజల గుండెల్లో ఎర్రజెండా ఉన్నదన్నారు. ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్యను గెలిపించి భూ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్యను గెలిపించాలని కోరుతూ కొనసాగుతున్న ప్రచారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఉధృతంగా సాగుతోంది. అందులో భాగంగానే ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పెత్తుల్లలో జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎర్రజెండా ఎగరడం ఖాయమన్నారు. బూర్జువ పార్టీ అభ్యర్థులు డబ్బు, మద్యం లేకుండా గ్రామీణ ప్రాంతంలో తిరుగుతారా, ఎన్నికల ప్రచారం చేయగలరా..? అని ప్రశ్నించారు. ప్రజల మద్దతు సీపీఐ(ఎం)కు ఉందన్నారు. దేశాన్ని 10 ఏండ్లు పాలించిన బీజేపీ ఏం చేసిందని ప్రశ్నించారు. 70 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పేదరికాన్ని నిర్మూలించలేక పోయిందని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర లేదన్నారు. కూలీలకు ఉపాధి కరువైందన్నారు. నిరుద్యోగం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని దివాళ తీసేందుకు కేంద్రం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. పీజీ, డిగ్రీ చేసిన నిరుద్యోగులు సైతం కూలీలుగా జీవనం గడుపుతున్నారని చెప్పారు. ఈ బతుకులు మార్చడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి చర్యలు చేపట్టాయని

మిగతా2లో...



ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హొలికేరీ

2లో...



ఓట్లు మనవి..సీట్లు వాళ్లకా ?

(మొదటిపేజీతరువాయి)

ప్రశ్నించారు. కేవలం పింఛన్లు,రైతు బంధు సరిపోదని నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకు, పేదల్లో ఆర్థిక స్వావలంభన కల్పించేందుకు ఇంటికో ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆ ప్రయత్నం చేయడం లేదన్నారు. ఒక్క ఇంటిని కూడా మంజూరు చేసిన పాపాన కేసీఆర్ ప్రభుత్వం పోలేదన్నారు. ఇండ్ల స్థలాలు ఇవ్వలేదన్నారు. పేదలు వేసుకున్న గుడిసెలను కూల్చి వేస్తున్నారని మండిపడ్డారు. వామపక్షాల ఉద్యమం ద్వారా పంపిణీ చేయబడిన భూములను పేదల నుంచి లాక్కుంటున్నారని అన్నారు. భూస్వాములకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ఈ తరుణంలో ఎంత కాలం మోసపోదామని ప్రజలను ప్రశ్నించారు. ఎర్రజెండాను గెలిపించి భూ ఉద్యమాల వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. పాలక ప్రభుత్వాలు చేస్తున్న ఎన్నికల హామీలను అమలు కోసం సైతం ఎర్రజెండా మాత్రమే ఉద్యమిస్తుందన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జయలక్ష్మి మాట్లాడుతూ ప్రజల పక్షాన నిరంతరం ఉద్యమిస్తున్న సీపీఐ(ఎం)కు మాత్రమే పేదలను ఓటు అడిగే హక్కు ఉందన్నారు. ఎన్నికల అప్పుడు వచ్చే నాయకుల మాటలు నమ్మొద్దన్నారు. పేదల కోసం పని చేసే నాయకులను గెలిపించుకోవాలని కోరారు. దేశాన్ని పాలించిన కాంగ్రెస్ రాష్ట్రాన్ని పాలిస్తున్న బీఆర్ఎస్ పేదలకు ఏమి చేసిందని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్, జగదీష్, కవిత, మండల కార్యదర్శి సీహెచ్ జంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు కిషన్, మండల నాయకులు గణేష్, రమేష్, రామకృష్ణారెడ్డి, పంది జంగయ్య, బుగ్గరాములు, విగ్నేష్, శాఖ కార్యదర్శులు భాస్కర్, మధు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటేనే దళారుల రాజ్యం







(మొదటిపేజీతరువాయి)

ఏర్పడుతుందన్నారు. మళ్లీ పట్వారీలు, పాత కథనే వస్తదన్నారు. మళ్లీ దళారి రాజ్యమే వస్తుందన్నారు. కాంగ్రెస్ అంటేనే దళారీ, పైరవీకారుల రాజ్యం అన్నారు. మన భూములు మనకు కాకుండా చేసే కుట్ర కాంగ్రెస్ చేస్తుందన్నారు. చాలా కష్టపడి ధరణి, కరెంట్ తెచ్చామన్నారు. కాంగ్రెస్ వాళ్లు అవన్నీ తీసేస్తాం అంటున్నారన్నారు. కాబట్టి ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను సీఎం కేసీఆర్ కోరారు. గతంలో జరిగిన అభివృద్ధి, ఈ పదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని తెలిపారు. పంటల సాగు కోసం అర్ధరాత్రి కరెంటు కోసం పోయి తాండూరులో 30 మంది రైతులు విద్యుద్ఘాతాలతో చనిపోయిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. రూ. 200లు ఉన్న పింఛన్ రూ. 2 వేలకు పైగా చేశామన్నారు. మళ్లీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ పెంచి ఇస్తామని తెలిపారు. ఏ రాష్ట్రంలో లేని పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తాండూరులో నీసం మంచినీళ్లు, సాగునీళ్లు ఇవ్వలేదని, తాండూరు ప్రజలు కాగ్నా నది వద్ద గుంతలు తీసి వడకట్టుకొని నీళ్లు తాగే పరిస్థితులు ఉండేవన్నారు. కానీ ఇప్పుడు మిషన్ భగీరథతో ప్రతి తండా, చిన్న చిన్న గ్రామాల్లో పరిశుధ్యమైన నీటిని సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. వ్యవసాయాన్ని ఆదుకునేందుకు రైతులకు రైతుబంధు, రైతుబీమా పథకాలను ప్రవేశపెట్టినట్టు తెలిపారు. దురదృష్టవశాత్తు రైతు చనిపోతే వారంలోపే బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల బీమా పథకాన్ని అందిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 7500 వరి కొనుగోలు కేంద్రాల ద్వారా ధ్యానం కొంటున్నామన్నారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినప్పటికి రైతులు బాగుండాలని మద్దతు ధరకు కొంటున్నామన్నారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నిజాయితీకి నిలబడ్డాడు అన్నారు. తాండూరు అభివృద్ధి కోసం రోహిత్‌రెడ్డి అడిగిన పనులన్నింటినీ 100శాతం చేస్తామని తెలిపారు. తాండూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. బీజేపీ వాళ్లు వచ్చి మన ప్రభుత్వాన్ని కూలగొట్టాలని కుట్ర చేస్తే వాళ్లను పట్టించి జైల్లో వేయించారన్నారు. ఈ సారి రోహిత్ రెడ్డికి టికెట్ ఇద్దామంటే మంత్రి మహేందర్‌రెడ్డి పెద్ద మనసు చేసుకుని అంగీకరించారన్నారు. రోహిత్ రెడ్డి నిజాయితీకి నిలబడ్డ వ్యక్తి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ తాండూరులో కుట్ర రాజకీయాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలందరూ వాటిని భగ్నం చేయాలన్నారు. పరాయి వ్యక్తులను తాండూరు నుంచి తరిమికొట్టాలన్నారు. అభివృద్ధి చేస్తున్న తనను మరోసారి గెలిపించాలని కోరారు. తాండూరు అభివృద్ధి కోసం మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరారు. కోట్పల్లి ప్రాజెక్టుకు ఆధునికరణ కోసం నిధులు మంజూరు చేయాలన్నారు. తాండూర్‌లో చిన్న సాగునీటి ప్రాజెక్టులైన జుంటుపల్లి,శివసాగర్ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలన్నారు. తాండూరులో పిజి కాలేజీ మంజూరు చేయాలన్నారు. రైస్ మిల్లర్ సమస్యలను సైతం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జనరల్ సెక్రటరి కేశవరావు, మధుసూదన్ చారి, ఎంపీ రంజిత్ రెడ్డి, కాసాని జ్ఞానేశ్వర్ రావు, రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, జెడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, వైస్ చైర్ పర్సన్ దీపా నర్సింలు, మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మీ వెంకటయ్య ఎంపీపీలు బాలేశ్వర్ గుప్త, అనురాధ, జడ్పీటీసీలు గౌడి మంజుల, సంధ్యారాణి, మార్కెట్ కమిటి చైర్మన్ పర్సన్ వీణ శ్రీనివాస్ చారి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పూ, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎనిమిది అసెంబ్లీ నియోజక వర్గాలలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హెూలీకేరీ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలైన 48-ఇబ్రహీంపట్నం, 49-ఎల్బీనగర్, 50-మహేశ్వరం, 51-రాజేంద్రనగర్ 52-శేరిలింగంపల్లి, 53-చేవెళ్ల, 83-కల్వకుర్తి, 84-షాద్‌నగర్ సెగ్మెంట్ల పరిధిలో 1419 ప్రాంతాల్లో 3453 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నవంబర్ 11 నాటికి రూపొందించబడిన ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం 35 లక్షల 23 వేల 219 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. ఓటర్లలో 80 ఏండ్లు పై బడిన సీనియర్ సిటిజన్లు 43 వేల 775 మంది ఉండగా, 40 శాతం పైబడి వైకల్యం కలిగిన వికలాంగులు 45 వేల 102 మంది ఉన్నారని తెలిపారు. వీరు ఇంటి నుండే ఓటు వేసేందుకు వీలుగా ఫారం-12 (డి) పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. అన్ని నిబంధనలను పాటిస్తూ, ఇళ్లకు పోలింగ్ అధికారుల బృందాలు వెళ్లి పూర్తి పారదర్శకంగా వీడియో చిత్రీకరణ నడుమ వారి ఓటింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నాయని, సీక్రెట్ ఓటింగ్ కోసం ఓటింగ్ కంపార్ట్ మెంట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అత్యవసర సర్వీసుల పరిధిలోకి వచ్చే 13 శాఖల ఉద్యోగులకు సైతం పోస్టల్ బ్యాలెట్ వెసులుబాటు కల్పించడం జరిగిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు నిర్దేశించిన తేదీలలో ఆర్.ఓ కార్యాలయాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంటుందని సూచించారు. ఈ నెల 20వ తేదీ నుండి ఈ బృందాలు ఓట్ ఫ్రమ్ హెూమ్ ప్రక్రియ చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ నెల 21 వరకు 1792 మంది ఓటు హక్కు హెూమ్ ఓటింగ్ ద్వారా వినియోగించుకున్నారని, పోలీస్ సిబ్బంది 1520 మంది ఓటు హక్కు పోస్టల్ బాలెట్ ద్వారా వినియోగించుకున్నారని తెలిపారు. జిల్లాలో పోలింగ్ ఒకసారి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసే అవకాశం ఎట్టి పరిస్థితుల్లోనూ కల్పించబడదని స్పష్టం చేశారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా ఇప్పటికే మొదటి ర్యాండమైజెషన్ ద్వారా ఆయా నియోజకవర్గ కేంద్రాలకు ఎలెక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం)లను తరలించి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల సంఖ్య కంటే 25 శాతం అదనంగా (రిజర్వు) బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను కేటాయించడం జరిగిందని వివరించారు. జిల్లాలో అన్ని సెగ్మెంట్లను కలుపుకుని 280 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారని అన్నారు. 31 మందిని తిరస్కరించడం జరిగిందని, 40 మంది ఉపసంహరణ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు 209 మంది బరిలో ఉన్నారని, వారికి గుర్తులను కేటాయించడం జరిగిందని తెలిపారు. మైక్రోఅబ్జర్వర్లు 283 మంది, పీ.ఓలు 3803 మంది, ఏ.పీ.ఓలు 3803, ఓ.పీ.ఓలు 7606 లు కలుపుకుని మొత్తం 15,212 మందిని పోలింగ్ విధుల కోసం ర్యాండమైజెషన్ ద్వారా బాధ్యతలు కేటాయించామని తెలిపారు. ఎన్నికలను సాఫీగా నిర్వహించేందుకు, ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షించేందుకు వీలుగా 270 సెక్టార్లను ఏర్పాటు చేస్తూ ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలను నియమించామని, అనునిత్యం 24 గంటలపాటు ఈ బృందాలు నిఘా ఉంచుతాయని అన్నారు. నిఘా బృందాల పనితీరును కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించేందుకు వీలుగా అత్యాధునిక సాంకేతికతో కూడిన పీ.టీ.జెడ్ కెమెరాలను నిఘా బృందాల వాహనాలకు అమర్చడం జరిగిందని వివరించారు. తనిఖీల సందర్భంగా జిల్లాలో ఇప్పటి వరకు నగదు, మద్యం, బంగారం కలుపుకొని 148 కోట్ల 98 లక్షల 98 వేల 473 రూపాయలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రచార సభలు, సమావేశాల కోసం సువిధ యాప్ ద్వారా దరఖాస్తులకు సకాలంలో అనుమతులు మంజూరు చేస్తున్నామని అన్నారు. సీ.విజిల్ యాప్ ద్వారా 403 ఫిర్యాదులు అందాయని, మొత్తం ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు.




వీర్లపల్లికి మద్దతుగా పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి

- కాంగ్రెస్ పథకాలను వివరించిన కర్ణాటక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ శరణు ప్రకాష్ పాటిల్

నవతెలంగాణ-షాద్‌నగర్

వీర్లపల్లి శంకర్ ప్రచారానికి మద్దతుగా పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయ ణస్వామి షాద్‌నగర్ పట్టణానికి చేరుకున్నారు. చౌదరిగూడ మండల పరిధిలోని ఎదిరా గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను కర్ణాటక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ శరణు ప్రకాష్ పాటిల్ వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చే పథకాలను కర్ణాటకలో అమలు చేస్తున్నామని తెలిపారు. మోసపూరిత హామీలను నమ్మకూడదని కాంగ్రెస్ మాట ఇస్తే మాట నిలబెట్టుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకం అందులో గ్యాస్ సిలిండర్ అందరికీ ఐదు వందలకే ఇస్తామని,మహిళకు అందరికి రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పిస్తామని వివరించారు. గృహ జ్యోతి కింద ప్రతి కుటుంబానికి రెండు వంద ల యూనిట్ల ఉచిత కరెంట్ అందజేస్తామని, అంతేకాకుండా యువ వికాసం ద్వారా ఉచిత ట్రేనింగ్ ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కర్ణాటకలో అమలవుతున్నాయని అందుకే ఇక్కడ కూడా అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వీర్లపల్లి శంకర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాండిచ్చేరి సీఎల్పీ నేత వైద్యనాథ్ పాండిచ్చేరి మాజీ మంత్రి అనంతరం, మహబూబ్ నగర్ పార్లమెంట్ అబ్జర్వర్ కుమార మంగళం పాల్గొన్నారు.



ప్రచారంలో చైర్‌పర్సన్ చేతికి గాయం

- ప్రకాష్ గౌడ్ గెలుపు కోసం ప్రచారం
- ప్రచారం కొనసాగించిన చైర్‌పర్సన్
- ప్రకాష్ గౌడ్ గెలుపే తమ లక్ష్యం
- నార్సింగి చైర్‌పర్సన్ రేఖాయాదగిరి

నవతెలంగాణ-గండిపేట్

నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ దార్గుపల్లి రేఖాయాదగిరి చేతికి గాయమైంది. ఎన్నిక ప్రచారం చేస్తుండగా కింద పడిపోయారు. అనంతరం చికిత్స చేయించుకున్నారు. చేతి గాయంతో అదేవిధంగా ప్రచారం చేస్తు బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలకు వివరిస్తున్నారు. నార్సింగి మున్సిపాలిటీలోని వట్టినాగులపల్లి, గౌలిదొడ్డి తమ సొంత వార్డులో మహిళలు, కార్యకర్తలతో కలిసి నిత్యం ప్రచారం చేస్తున్నారు. రాజేంద్రనగర్‌ను అభివృద్ధి చేస్తున్న ప్రకాష్‌గౌడ్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. పదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలను గెలిచిన వెంటనే అమలు చేస్తామని తెలిపారు.





సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కాలె యాదయ్యకు ఓటమి భయం పట్టుకుంది

- ఓటమి భయంతోనే కాంగ్రెస్ అభ్యర్థిపై దుష్ప్రచారం
- పోలీసులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం
- టీపీసీసీ ప్రధానకార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-షాబాద్

చేవెళ్లలో ఓటమి భయంతోనే ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ అభ్యర్థిపై దుష్ప్రచారానికి తెరలేపారనీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, రాంరెడ్డిలతో కలిసి మాట్లాడుతూ మంగళవారం రాత్రి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీంభరత్‌పై లేనిపోని ఆరోపణలతో కూడిన వాల్ పోస్టర్లు, సోషల్ మీడియాలో పార్టీని, అభ్యర్థిని బదనాం చేయడానికి బీఆర్ఎస్ నాయకులు తెరలేపారన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్యపై కేసులు లేవా అని ప్రశ్నించారు. భీంభరత్ పేదల కోసం చేసిన పోరాటాల ఫలితమే,ఈ కేసులు అని వెల్లడించారు. నియోజకవర్గంలో భీంభరత్‌కు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు అంటించిన వారిని పోలీసులకు అప్పగించిన ఉదాసీనంగా వ్యవహారించారన్నారు. ఈ విషయంలో ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. అన్ని సర్వేల్లో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గెలుపును సూచించడంతో కాలె యాదయ్య వెనక నుంచి తన కార్యకర్తలతో పిరికిపంద చర్యలు పాల్పడుతున్నారని ఆరోపించారు. గత నెలలో నవాబ్ పేట్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉపెందర్‌రెడ్డిపై ఎమ్మెల్యే కాలె యాదయ్య అనుచరులు దాడి చేసి, ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టి ఇబ్బందులకు గురిచేసిన విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. త్వరలోనే యాదయ్య కేసుల చిట్టా కూడా విప్పుతామని హెచ్చరించారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల చీకటి ఒప్పందంతోనే కాంగ్రెస్ నాయకుల కార్యాలయాలు ఇండ్లలో ఐటీ, ఈడీ దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా చేవెళ్లలో బీంభరత్ విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. అభ్యర్థి భీంభరత్‌కు వ్యతిరేకంగా వాల్‌పోస్టర్లు అంటించిన ఏడుగురిని పోలీసులు ఎన్నికలు పూర్తయ్యే వరకు తమ కస్టడీల్లో ఉంచుకోవాలని కోరారు. శాంతభద్రతలను కాపాడాల్సిన బాధ్యత పోలీసులదేన్నారు. దమ్మున్న నాయకులు ప్రజాక్షేత్రంలో హుందాగా పోరాడాలే తప్పా, ఇలాంటి వ్యక్తిగత దూషణలు, కక్షలకు పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంపీటీసీ అశోక్, సర్పంచ్ వెంకటేష్, టీపీసీసీ మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి ఆశ్వక్‌అలీ, డీసీసీ ప్రధాన కార్యదర్శి భార్గవరామ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు గడ్డం చంద్రయ్య, నాయకులు తమ్మలి రవీందర్, రషీద్‌పటేల్, చేవెళ్ల స్వామి, పెంటారెడ్డి, చెన్నయ్య, నర్సింహులు, చిన్నయ్య, ఆంజనేయలుగౌడ్, సు భాష్ రెడ్డి, సత్యనారాయణ, యాదగిరి, బుచ్చయ్య, శ్రీను, కిషోర్‌నాయక్, కృష్ణ, రాములు, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు, భూములిచ్చింది కాంగ్రెస్సే..

- ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీంభరత్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

పేదలకు ఇండ్లు, భూములు పంపిణీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అందరికీ న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీంభరత్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని వర్తక వ్యాపారస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను చేవెళ్లలో గెలిపిస్తే, అందరికీ సమన్యాయం జరుగు తుందన్నారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడే విధంగా ప్రతి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి ఉదయ మోహన్‌రెడ్డి, సీని యర్ నాయకులు సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు వై. ప్రకాష్‌గుప్తా, మండలాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, బల్వంత్ రెడ్డి, వీరారెడ్డి, సర్ తాజ్, తౌఫిక్, కాశెట్టి మోహన్, వర్తక వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ముందుగా గడ్డమల్లయ్యగూడలో ప్రారంభమై గున్‌గల్, చౌదర్పల్లి, మొండి గౌరెల్లి, యాచారం, మోగుల్లవంపు, గాండ్లగూడ, తమ్మలోనిగూడ, మాల్, మంతన్ గౌరెల్లి గ్రామాల్లో సీపీఐ(ఎం) ఎన్నికల ప్రచారం జరిగింది. చౌదర్పల్లిలో సీపీఐ(ఎం) మహిళా శ్రేణులు అభ్యర్థి పగడాల యాదయ్యకు బొట్టు, హారతితో ఘన స్వాగతం పలికారు.

నవతెలంగాణ-యాచారం

Format C-2

(for political party to publish in website, Newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of political party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

*Name of Election : **STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of State/UT : **TELANGANA**

Sl No	Name and address of candidate	Name of the constituency	Pending criminal cases		Details about cases of conviction for criminal offences	
			Name of the Court, Case No. & status of the case(s)	Section of Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s)& punishment imposed
1	**PAGADALA YADAIAH**	**IBRAHIM PATNAM - 48**	JCJ CUM AMM at Ibrahimpat nam 13/2019CC NO. 475/2019 Pending	353, 504, 506, 212 IPC, PS :Manchal	Nill	Nill
			Addl. Junior Civil Judge cum XVI Addl. Metropolitan Magistrate66/ 2019CC NO.477/2019 Pending	186, 506 IPC, PS : Manchal	Nill	Nill
			Addl. Junior Civil Judge cum XVI Addl. Metropolitan Magistrate105/ 2020CC NO.640/2021 Pending	447, 427, 504, 506, 109 r/w 34 IPC, PS :Manchal	Nill	Nill
			Addl. Junior Civil Judge cum XVI Addl. Metropolitan Magistrate 143/2020CC NO.385/2021 Pending	447, 427, 506, 109 r/w 34 IPC, PS :Manchal	Nill	Nill
			Ranga Reddy District court 358/2022 Pending	420, 406, 504, 506 IPC and SEC 3(1)(r), 3(1)(f), 3(2) (Va) SC & ST POA Act 2015 – ACP, Ibrahimpatnam - PS :MANCHAL	Nill	Nill
			Nill 361/2023 Pending 447, 427 IPC and 39 PDPP Act Issued notice U/S 41A CRPC – PS: Abdullapur		Nill	Nill

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
గురువారం | నవంబర్ 23 2023 | www.navatelangana.com

27 నుంచి ఆరుట్లలో బుగ్గ జాతర ప్రారంభం



నవతెలంగాణ-మంచాల

ప్రతి ఏడాది కార్తీకమాసంలో ఆరుట్ల గ్రామంలో నిర్వహించే బుగ్గ రామలింగేశ్వరస్వామి ఉత్సవాలు ఈ నెల 27న ప్రారంభమై, అక్టోబర్ 12న ముగుస్తాయని సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. బుధ వారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో 'బుగ్గ రామలింగేశ్వర స్వామి ఉత్సవాల' వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాండాల జంగయ్యగౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సిహెచ్. వెంకటేష్, వార్డు సభ్యులు మానుపాటి వెంకటేష్, కొండూరు మల్లేష్, ఎండీ. సద్దాంహుస్సేన్, గ్రామ కో-ఆప్షన్ సభ్యులు నాయినంపల్లి యాదయ్యగౌడ్, పీఏసీఎస్ డైరక్టర్ కొంగర జనార్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరక్టర్ ఎండీ. జానీపాషా, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, గ్రామస్తులు గుడ్డి మల్ల చంద్రయ్య, చిందం రఘుపతి, మార సురేష్, దామార భూపాల్, మధు, పోలమోనీ శివ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



రుద్రారం గ్రామంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి

మరోసారి యాదన్నను ఆశీర్వదించండి

- జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి

నవతెలంగాణ-షాబాద్

60 ఏండ్లలో జరగని అభివృద్ధి కేవలం తొమ్మిన్నరేండ్లలో చేవెళ్ల నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను మరోసారి ఆశీర్వదించాలని జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి అన్నారు. బుధవారం జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డితో కలిసి మండల పరిధిలోని నాగల్గూడ, తాళ్లపల్లి, రుద్రారం, హైతాబాద్, మద్దూర్, నాగర కుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ మోసపూరిత మాటలను నమ్మవద్దనీ, కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే, రాష్ట్రం అంధకారమవుతుందన్నారు. చేవెళ్లలో మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు కృష్ణగౌడ్, పెంటయ్య, స్వర్ణలత సతీష్, మల్లేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

ఎమ్మెల్యేగా కాలె యాదయ్యను గెలిపించాలి

- చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి



నవతెలంగాణ-చేవెళ్ల

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించి మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మార్పల్లి మాలతి కృష్ణారెడ్డి, ఇబ్రహీంపల్లి గ్రామ సర్పంచ్ మంజుల జంగారెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి గ్రామంలోని పలు కాలనీల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించాలని ప్రచార కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీ ఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలను పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు మంజుల జంగారెడ్డి, భీమయ్య, మల్లారెడ్డి, సులోచన్ ఆంజనేయులుగౌడ్, గాయత్రి గోపాలకృష్ణ, రహిమాభేగం, లక్ష్మిసత్యానారయణ, కేసారం శ్రీనివాస్ యాదవ్, వెంకటయ్య, నడిమొళ్ల లావణ్యాశంకర్, నరహరిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జంగారెడ్డి, నాయకులు స్వామి గౌడ్ పాల్గొన్నారు.



కార్మికులు, రైతుల పక్షాన నిలిచే ఎర్రజెండాకే ఓటేయ్యాలి





- పేదల సంక్షేమాన్ని మరిచిన స్థానిక ఎమ్మెల్యే
- ఎన్నికల సమయంలో దర్శనమిచ్చిన మల్‌రెడ్డి రంగారెడ్డి
- కంపెనీల పేరుతో వందల ఎకరాల భూమిని గుంజుకున్నా ప్రభుత్వం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకే కోవకు చెందిన పార్టీలే..
- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బి. భూపాల్

నవతెలంగాణ-యాచారం

కార్మికులు, రైతులు, కర్షకుల పక్షాన నిలిచే ఎర్రజెండాకు ఓటేయ్యాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బి. భూపాల్ ఓటర్లను కోరారు. బుధవారం యాచారం మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ, గున్‌గల్, చౌదర్పల్లి, యాచారం, మొగుళ్ళ వంపు, గాండ్లగూడ, తమ్మలోనిగూడ, మాల్, మంతన్‌గౌరెల్లి గ్రామాల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చౌదర్పల్లిలో సీపీఐ(ఎం) అభ్యర్థికి ప్రజలంతా బొట్టుతో ఘన స్వాగతం పలికి మద్దతు తెలిపారు. అనంతరం గ్రామంలో ప్రచార రథంతో ర్యాలీ నిర్వహించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటేయ్యాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత పదిహేనేండ్లుగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేదల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. పేదల భూములను గుంజుకుని పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని కొనసాగించి కోట్ల రూపాయలకు పడగలెత్తారని అన్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. పదేండ్ల కాలంలో కొత్తగా పెండ్లీలు అయిన జంటలకు రేషన్ కార్డు రాక, ఉండటానికి ఇల్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు దర్శనమిస్తున్నారని విమర్శించారు. ధరణిలో ఈ ప్రాంత పేదల, మధ్యతరగతి రైతుల భూ సమస్యలు పరిష్కారం కాక రెవెన్యూ కార్యాలయంలో చుట్టూ తిరిగుతున్నప్పటికీ ఆ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు మూడుసార్లు గెలిచారని, వారు అందించిన ప్రజా సంక్షేమం గొప్పదన్నారు. యాచారం గ్రామంలో భూ సమస్యలు తీవ్రంగా ఉన్నాయనీ, వాటి పరిష్కారానికి కృషి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఓటర్లంతా ఆలోచించి పేదల పక్షాన నిలబడే సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యకు ఓట్లేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

పదేండ్ల కాలంలో ఇల్లు, రేషన్ కార్డు ఇవ్వని ప్రభుత్వం : సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య

తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, ఉద్యోగాల పేరుతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు , రేషన్ కార్డులు ఇవ్వలేదని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక్కరోజు కూడా పట్టించుకోలేదనీ, నియోజకవర్గంలో ఏం మొఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. మూడు పర్యాయలుగా సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలుగా కొండిగారి రాములు, మస్కు నరసింహలు నిరంతరం పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. వారి హాయాంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. పేదలకు ఇండ్లు రావాలన్నా, రేషన్ కార్డు కావాలన్నా సీపీఐ(ఎం) నక్షత్రం గుర్తుకు అధిక ఓట్లు వేసి, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని పగడాల యాదయ్య ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. మధుసూదన్ రెడ్డి, చంద్రమోహన్, జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రామచందర్, కందుకూరి జగన్, పి అంజయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, మండల కమిటీ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, శ్రీమన్నారాయణ, ఆలంపల్లి జంగయ్య, అమీర్పేట మల్లేష్, ఎంజె. వినోద్ కుమార్, మస్కు అరుణ, ఉమా, పుష్ప, మస్కు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష పార్టీలకు భారీ షాక్

- నన్ను ఆదరించండి, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



నవతెలంగాణ-కందుకూరు

మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామనీ, నన్ను మరోసారి ఆదరించి, అధిక మెజార్టీతో గెలిపిస్తే, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామానికి చెందిన టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 100 మంది కార్యకర్తలు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జిట్టే రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షులు కొలను విఘ్నేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలకు మంత్రి గులాబీ కండువా కప్పి, సాదరంగా బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వా నించారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డికీ తమ మద్దతు ఇస్తామనీ బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వార్డు మెంబర్లు యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
గురువారం | నవంబర్ 23 2023 | www.navatelangana.com

సిద్దులూరులో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-వికారాబాద్ రూరల్

మండలంలోని సిద్దులూరులో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని పార్టీ గ్రామ నాయకులు బుధవారం నిర్వహించారు. వికారాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు





- రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్
- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
- గతంలో రెండు కొత్త మండలాలు ఇచ్చాం
- కంకల్, దాదాపూర్‌లను రెండు కొత్త మండలాలుగా చేస్తాం

నవతెలంగాణ-పరిగి

కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు అని సీఎం కేసీఆర్ అన్నారు. బుధవారం పరిగి పట్టణ కేంద్రంలోని జింఖానా గ్రౌండ్‌లో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం కేసీఆర్ హాజరయ్యారు. సీఎం కేసీఆర్ మాట్లాడుతూ ఎన్నికలు రావడంతో తిమ్మిని బమ్మి చేస్తూ పార్టీలు మారుతున్నారని విమర్శించారు. కార్యకర్తలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చర్చ పెట్టాలని సూచించారు. పరిగిలో ఎమ్మెల్యే మహేష్ రెడ్డి గెలిస్తేనే రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. గతంలో ఉన్న తెలంగాణను ఊడగొట్టి ఆంధ్రాలో కలిపింది కాంగ్రెస్ అని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.200 పింఛన్ ఇచ్చేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక దానిని రూ.1,000 పెంచి 2018 లో రూ.2 వేలు చేశామన్నారు. ఇప్పుడు రూ.5 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. రైతుబంధు పుట్టించింది కేసీఆర్ అని అన్నారు. మాజీ పీసీసీ ఉత్తంకుమార్ రైతుబంధు వేస్ట్ అని అంటున్నాడు కాంగ్రెస్ వస్తే రైతులకు తిప్పలు తప్పవన్నారు. కర్ణాటకలో 5 గంటలు కరెంటు ఇస్తున్నారని తెలిపారు. తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటలు కరెంటు ఇవ్వడమే కాకుండా, రైతుబంధు రూ.10,000 నుండి 16 వేలకు కాబోతున్నాయన్నారు. కాంగ్రెస్ వస్తే ధరణిని బంగాళాఖాతంలో పడేసి భూమాతను తీసుకొస్తామని అంటున్నారు. భూమాతన భూమేతన అని ఎద్దేవ చేశారు. వచ్చే సంవత్సరం నుండి మిషన్ మేడ్ ద్వారా ఇండ్లు లేని వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టిస్తామన్నారు. సీఎం కేసీఆర్ బతికున్నంత వరకు తెలంగాణ సెక్యులర్ రాష్ట్రంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో 3,500 కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేస్తే, పరిగిలో 52 కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేశామని గతంలో2 కొత్త మండలాలు ఇచ్చామన్నారు. కంకల్, దాదాపూర్‌లను 2 కొత్త మండలాలుగా చేస్తామని ఐటిఐ, పాలిటెక్ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని మహేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే నెలరోజులలో ఇచ్చిన హామీలు నెరవేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో ఇచ్చిన హామీలన్నీ సీఎం కేసీఆర్ నెరవేర్చారన్నారు. గతంలో 2 కొత్త మండలాలు అడగగానే చోడపూర్, మహ్మదాబాద్ ఇచ్చారని గుర్తుచేశారు. 30 ఏండ్ల కల పరిగిలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు మహమ్మదాబాద్‌లో జూనియర్ కాలేజ్ కావాలంటే సీఎం కేసీఆర్ నెరవేర్చారన్నారు. 52 తండాలను కొత్త గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారని, 32 గ్రామాలకు రోడ్లు లేవని అడిగితే తన సొంత నిధుల నుండి నిధులు కేటాయించారని తెలిపారు. పరిగి పట్టణ కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని, కుల్కచర్లలో ఐటిఐ జూనియర్ కళాశాల కావాలని, గండిట్, మహమ్మదాబాద్ మండలాలను వికారాబాద్‌లో కలపాలని కోరారు. కార్యక్రమంలో పరిగి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ నాగేందర్, పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, కొప్పుల ప్రతిమ రెడ్డి, కొప్పుల దీప్తి రెడ్డి, ఎంపీపీ అరవింద్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, జడ్పిటిసిలు నాగిరెడ్డి, హరిప్రియ ప్రవీణ్ రెడ్డి, కాసాని వీరేష్, అన్వర్ సేట్, రాజేందర్, ప్రవీణ్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొప్పుల హరీశ్వర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన సీఎం కేసీఆర్





నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలో బుధవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన సీఎం కేసీఆర్ మొదట నేరుగా కొప్పుల మహేష్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కొప్పుల హరీశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కొప్పుల హరీశ్వర్ రెడ్డి సతీమణి గిరిజాదేవిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీఎం కేసీఆర్ వెంబడి మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేశవరావు, ఎంపీ రంజిత్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృత్యువాత



నవతెలంగాణ-ధారూర్

విద్యుద్ఘాతంతో ఎద్దు మృత్యు వాత చెందిన ఘటన బుధవారం మండల పరిధిలోని జీడిగడ్డ తండాలో జరిగింది. జీడిగడ్డ తండాకు చెందిన బాధితుడు గోపాల్ అనే రైతు పొలం గట్టుపైన ఎడ్లను మేపుతున్నాడు. ట్రాన్స్‌ఫారం చుట్టూ ఎలాంటి రక్షణా కంచ లేకపోవడం వల్ల ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి ఎద్దు మృత్యువాత చెందింది. వ్యవసాయానికి ఆధారమైన ఎద్దు చనిపోవ డంతో రైతు గోపాల్ కన్నీరు మున్నీరయ్యారు. సుమారు రూ.80 వేల నష్టం వాటిల్లిందని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజా ప్రతినిధులను కోరారు.

విమానాశ్రయంలో 970.4 గ్రాముల బంగారం పట్టివేత





నవతెలంగాణ-శంషాబాద్

విదేశాల నుంచి అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేసి పట్టుకున్నారు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ప్యాసింజర్ ప్రొఫైలింగ్ ఆధారంగా, 3 వేర్వేరు కేసుల్లో జెడ్డా నుండి వస్తున్న ఇద్దరు ప్రయాణికులను, దుబాయ్ నుండి ఎయిర్ పోర్టుకు వచ్చిన 1 ప్రయాణికున్ని అనుమానంతో హైదరాబాద్ కస్టమ్స్ అధికారులు నిలిపివేశారు. క్షుణ్ణంగా తనిఖీ చేసిన అధికారులకు 2 పిసి బంగారు కడ్డీలు, 1 పిసి బంగారు కడ్డీలు, ఒక పిసి బంగారు కంకణం, గుర్తించారు. వెంటనే బంగారాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. ము గ్గురు నిందితులనుంచి స్వాధీనం చేసుకున్న 970.4 గ్రాముల విలువ రూ. 61.21 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

నేడు ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుర్గం చెరువు మల్లేశం



నవతెలంగాణ-బంట్వారం

వికారాబాద్ పట్టణంలో గురువారం నిర్వ హించే ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీఎం కేసీఆర్ హాజరవుతున్నారని మండల నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం చెరువు మల్లేశం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం వికారాబాద్ పట్టణం లోనీ బ్లాక్ గ్రౌండ్‌లో సభ జరుగుతుందని మధ్యాహ్నం 12.30 గంటలకు సీఎం కేసీఆర్ హాజరవుతారని తెలిపారు. మండల బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



- తాండూరులో వాసవి హాస్పిటల్ ప్రారంభం
- బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్

నవతెలంగాణ-తాండూరు

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ అన్నారు. బుధవారం తాండూరు పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాసవి హాస్పిటల్‌ను ఆయన ప్రారంభించారు. డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. తాండూరు నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వాసవి ఆస్పత్రి ముందుండాలన్నారు. ప్రజలకు అన్ని వేళల్లో అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలను పొందాలన్నారు. సేవ దృక్పథంతో ఆస్పత్రి నిర్వహణ ఉండాలన్నారు. తాండూర్‌లో అన్ని రకాల సౌకర్యాలతో వాసవి ఆస్పత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి డాక్టర్లు సతీష్ కుమార్, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ హర్ష ప్రదీప్, డాక్టర్ నీరజ, డాక్టర్ సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లు పరిశీలన



- ఐఏఎస్ జనరల్ అడ్వైజర్ సుధాకర్, క్వాల్ క్నో మహేందర్, సెర్ప్ డీఆర్డీఏ అడిషనల్ పీడీ నర్సింహులు

నవతెలంగాణ-చౌడాపూర్

ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వికారాబాద్, పరిగి నియోజకవర్గాల ఐఏఎస్ జనరల్ అడ్వైజర్ సుధాకర్, క్వాల్ క్నో మహేందర్, సెర్ప్ డీఆర్డీఏ అడిషనల్ పీడీ నర్సింహులు బుధవారం చౌడాపూర్ మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల ఏర్పాటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి స్వీకరణ వాటి పంపిణీకి సరిపడా స్థలం, రవాణా సౌకర్యం, టాయిలెట్స్ వంటి వసతులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఎన్నికల నిర్వహణను కట్టుదిట్టం చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, తదితరులున్నారు.

మళ్లీ అధికారం బీఆర్ఎస్‌దే





- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సేరి రాంరెడ్డి

నవతెలంగాణ-కుల్కచర్ల

రాష్ట్రంలో అధికారం మళ్లీ బీఆర్ఎస్ చేపడుతుందని పరిగి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సేరి రాంరెడ్డి అన్నారు. బుధవారం పరిగి పట్టణంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాదసభకు మండలం నుండి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ హరికృష్ణ, జడ్పీటీసీ రాందాస్, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు రాజు, కృష్ణ గౌడ్, శ్రీశైలం, వెంకటేష్ బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం





- కాంగ్రెస్ వస్తే దళారుల రాజ్యం
- ప్రజల సంక్షేమానికే ప్రభుత్వం కృషి
- రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్

నవతెలంగాణ-కొడంగల్

తెలంగాణ రాష్ట్రం సాధించేందుకే బీఆర్ఎస్ పుట్టిందని అనేక ఉద్యమ ద్వారా రాష్ట్రం సాధించామని ఎన్నికలో ప్రజలు ఆగం కాకుండా ఆలోచించి ఓటేయాలని పని చేసే వాళ్లకు ప్రజల మధ్యలో ఉండే వాళ్ళకు ఓటు వేస్తే 5 ఏండ్లలో కొడంగల్ మరింత అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో ఎన్నికల ప్రచార సభ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, భూగర్భ గనుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్లుగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. పట్నం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా మరో మారు గెలుపొందితే రైతుబంధు రూ.16 వేల అందిస్తామన్నారు. 24 గంటల కరెంటు ఉండాలంటే నరేందర్ రెడ్డిని గెలిపించాలన్నారు. 9 ఏండ్లలో రేవంత్ రెడ్డి ఒక్క అభివృద్ధీ పనీ చేయలేదన్నారు. పనిచేసే నరేందర్ రెడ్డి కావాలా ఫాల్తు మాటలు మాట్లాడే రేవంత్ రెడ్డి కావాలా ప్రజలు ఆలోచించాలన్నారు. నరేందర్ రెడ్డిని మరో మారు గెలిపిస్తే ఆయన స్థాయి పెరుగుతుందన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందన్నారు. ఎన్నికల తర్వాత కొడంగల్ ప్రజలతో ఒకరోజు గడుపుతానని అన్నారు. కొడంగల్‌లో ఏం పనులు కావాలన్నా ఇస్తామని మంచి వ్యక్తి నరేందర్ రెడ్డి గెలిపిస్తే కొడంగల్ అభివృద్ధి బాధ్యత నాదన్నారు. రేవంత్ రెడ్డి మాటలకు మోసపోవద్దు అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును సంవత్సర కాలంలో పూర్తిచేసి కొడంగల్ ప్రాంతానికి అందిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యదర్శి కేశవరావు, ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ శిరీష, వెంకటేశ్వర్ రెడ్డి, కిషన్ రావు, బాబా పసియోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోనాయకులకు, కార్యకర్తలకు విలువలేదు

- ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మాజీ స్టేట్ జనరల్ సెక్రెటరీ హేమంత్ కుమార్

నవతెలంగాణ-తాండూరు

కాంగ్రెస్‌లోనాయకులకు, కార్యకర్తలకు విలువలేదని ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మాజీ స్టేట్ జనరల్ సెక్రెటరీ హేమంత్ కుమార్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్ రెడ్డి సమక్షంలో బీఅర్ఎస్‌లో చేరారు. హేమంత్ కుమార్ మాట్లాడుతూ. తాండూరు బయటి వ్యక్తులకు స్థానం లేదన్నారు.ఎన్నికల్లో రోహిత్ రెడ్డికి భారీ మెజారిటీ ఖాయమన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని నమ్మి మోసపోవద్దన్నారు. ఎమ్మెల్యే రోహిత్ సమక్షంలో కాంగ్రెస్‌కు ఎన్నో ఏండ్లనుంచి ఎనలేని సేవ చేసినప్పటికీ సరైన ప్రాధాన్యం లేకపోవడం చేత బీఆర్ఎస్‌లో చేరామన్నారు. కాంగ్రెస్ సీనియర్లకు ప్రాధాన్యం ఇవ్వకుండా అవమానపరచడంలో ముందుంటుందన్నారు. తాండూరులో కష్టపడి పని చేసిన వారికి కాంగ్రెస్ లో స్థానం లేదని స్థానం లేదని నేడు బీఆర్ఎస్‌లో చేరామన్నారు. రోహిత్ రెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి కష్టాలు తీర్చిన ఘనత కేసీఆర్ దే !



- తండాలను పంచాయతీలు చేశారు
- ప్రతి పంచాయతీకీ రోడ్లు, డ్రయినేజీలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి



నవతెలంగాణ-దోమ

రాష్ట్రం ఏర్పడక ముందు పల్లెల్లో తాగునీటి తండ్లాట తాండ విస్తుండేదనీ తాగు నీటి కష్టాలు తీర్చిన ఘనత కేసీఆర్ దేనని పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఊటుపల్లి, తండాలో ఎన్నికల ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. పేదల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా మహేష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.నర్సింలు, నాయకులు మల్ రెడ్డి,నారాయణ, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్, హర్షవర్ధన్ రెడ్డి, ఎల్లప్ప, వెంకటయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నెక్సస్ మాల్ తమ బ్లాక్ ఫ్రైడే సేల్ ప్రారంభం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

భారతదేశపు అతిపెద్ద రిటైల్ ప్లాట్‌ఫారమ్ అయిన నెక్సస్ సెలెక్ట్ మాల్స్ తమ బ్లాక్ ఫ్రైడే సేల్‌ను ప్రారంభించారు. ఈ నెల 24 నుండి 26 వరకు ఆఫర్‌లు, డీల్‌లు హామీతో కూడిన సంతృప్తిని పొందవచ్చుని నిర్వాహకులు తెలిపారు. కొన్నేండ్లుగా నెక్సస్ హైదరాబాద్ మాల్ తాజా ట్రెండ్‌లను కొనసాగిస్తూ, ఉత్తేజకరమైన ఈవెంట్‌లు, యాక్టివేషన్‌లతో నగరానికి సంబంధించినది షాపింగ్ చేసే ప్రతి ఒక్కరూ తమతో షాపింగ్ చేయడం కోసం ఇంటికి తీసుకెళ్ళేలా చేస్తుందన్నారు. ఈ బ్లాక్ ఫ్రైడే సేల్ సమయంలో 50కి పైగా బ్రాండ్‌లు పరిమిత కాలానికి 70 శాతం వరకు తగ్గింపును అందజేస్తున్నాయి. రూ.15 వేల నుండి 60 వేల వరకు షాపింగ్ చేయండి డబుల్ బెడ్ షీట్‌లు, జాక్ అండ్ జోన్స్ డఫిల్ బ్యాగ్‌లు, 3 పీసీ నాన్-స్టిక్ వంటసామాను పొందండని, 1,50 వేల ఎలక్ట్రానిక్స్, ఆభరణాల కొనుగోళ్ల కోసం, 5 గ్రాముల వెండి నాణేలను, రూ. 3 లక్షల కోసం ప్రత్యేకమైన 10 గ్రాముల వెండి నాణేన్ని పొందండని వెల్లడించారు. నవంబర్ 24న మిడ్‌నైట్ గిఫ్ట్ స్పెషల్‌ని మిస్ కాకూడదని, పొడిగించిన షాపింగ్ గంటలలో షాపింగ్ చేయండి గిఫ్ట్ వోచర్‌ల రూపంలో 25 శాతం క్యాష్‌బ్యాక్‌ని ఆస్వాదించండని సూచించారు. పండుగల సీజన్ కోసం సెట్ చేసుకోండని మీ వార్డ్‌రోబ్‌ను అప్‌గ్రేడ్ చేయండి, మీకు ఇష్టమైన గాడ్జెట్‌లను మీ చేతులతో పొందండి లేదా డీల్‌లు ముగిసేలోపు మీ ప్రత్యేక వ్యక్తి కోసం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బహుమతిని కొనుగోలు చేయండని తెలిపారు.

సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలను అందించింది కేసీఆర్

- బీఆర్ఎస్ అధికార ప్రతినిధి రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ రహముల్లా ఖాన్



నవతెలంగాణ-షాద్‌నగర్

రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు అభివృ ద్ధి సంక్షేమ ఫలాలను అందించింది ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ రహముల్లా ఖాన్ అన్నారు. బుధవారం షాద్‌నగర్ నియోజకవర్గం కేం ద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ ఖాజా ఇంద్రిస్‌తో కలిసి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించిన యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల కనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సుపరిపాలనను అందించారని కొనియాడారు. కాంగ్రెస్, బీజేపీలు ఒకటే అని టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు రేవంత్ రెడ్డిని కిషన్ రెడ్డిని నరేంద్ర మోడీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మైనార్టీల అభివృద్ధి సంక్షేమానికి కృషిచేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమని కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలు తప్ప అభివృద్ధి సంక్షేమం ఉండదని ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా సీఎం సభకు తరలిన ప్రజలు

- బీఆర్ఎస్ యువ నాయకుడు మఠం రాజశేఖర్



నవతెలంగాణ-చౌడాపూర్

మండల పరిధిలోని మందిపాల్ గ్రామం నుండి బీఆర్ఎస్ యువ నాయ కుడు మఠం రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం పరిగి జరిగే సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభ కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా తండోపతండాలుగా బయలుదేరారు. అయన మాట్లాడుతు ప్రజా ఆశీర్వాద సభకు స్వచ్ఛందంగా బయలుదేరుతున్న ప్రజానీకాన్ని చూసి ప్రతిపక్ష పార్టీలలో వణుకు పుట్టిం దన్నారు. కార్యక్రమంలో చెన్నయ్య, నర్సింలు, కేశవులు, నర్సింలు, కృష్ణయ్య, శ్రీను, బాలయ్య, భీమయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదకరమైన వాతావరణంలో వినాయక కన్వెన్షన్ ప్రారంభం





- మూడు ఎకరాల స్థలంలో ఆకర్షణీయంగా ఏర్పాటు
- 23న వినాయక కన్వెన్షన్ లో హెూమం కార్యక్రమం
- 24న ప్రారంభోత్సవం
- వినాయక కన్వెన్షన్ నిర్వాహకులు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్

నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలో ని పాత కుంట ఆదర్శనగర్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన వినాయక కన్వెన్షన్ ఆహ్లదకరమైన వాతావరణంలో నెలకుంది. మూడు ఎకరాల విశాలమైన స్థలంలో ఆకర్షణీయమై న ఏర్పాట్లతో భారీ ఏర్పాట్లతో ప్రారంభం కానుంది. నేడు 23న హెూమం చండీయాగం కార్యక్రమం 24 న ప్రారంభోత్సవం ఉంటుందని వినాయక కన్వెన్ష న్ ఫంక్షన్ హాల్ ప్రొప్రైటర్, వ్యవసాయ మార్కెట్ క మిటీ మాజీ చైర్మన్ వర్యా విఠల్ నాయక్ తెలిపారు. 24న ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. 3 ఎకరాల స్థలంలో ఫంక్షన్ హాల్, ఒక ఎకరాస్థలంలో పార్కు నిర్మించినట్లు చెప్పారు. అధునాతన హంగులతో, అ న్ని వస్తులతో పూర్తి స్థాయి ఏసిహాల్‌లతో సుందరం గా తీర్చిదిద్దినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్ర మంలో నియోజకవర్గంలోని నాయకులు అధికారులు ప్రజలు హాజరై ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

రాష్ట్రఅభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్న ప్రతిపక్ష నాయకులు

- మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-చందానగర్

హైదరాబాదులో జరిగిన అభివృద్ధి సూపర్ స్టార్ రజినీకాంత్‌కు అర్థం అయింది కానీ ఇక్కడే ఉన్నా కాంగ్రెస్, బీజేపీ ప్రతిపక్ష గజినీలకు మాత్రం అర్థం కావట్లేదని మంత్రి కేటీఆర్ అన్నారు. అభివృద్ధి మా కులం, సంక్షేమమే మా మతం అంటూ పేదలను కడుపుల పెట్టుకుని చూసుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజాలు మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించి ప్రతిపక్షాల నోరు మూయించాలన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ బుధవారం రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. తెల్ల రేషన్ కార్డుదారులకు డిసెంబర్ 3వ తేదీ తర్వాత సన్నబియ్యం, కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పథకం ద్వారా రూ.5 లక్షల ఇన్సూరెన్స్ అందజేస్తామనితెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కరెంటు కోతలు లేవని ఎన్నో ఫ్లైఓవర్లు, అండర్ పాసు బ్రిడ్జిలు, ప్రతి కాలనీలో మెరుగైన రవాణా సదుపాయం కల్పించామన్నారు. ప్రస్తుతం70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కిలోమీటర్లు 250 కిలోమీటర్లు విస్తరిస్తామని తెలిపారు. వర్షాలు పడినప్పుడల్లా హైదరాబాద్ శివారు ప్రాంతాలలో డ్రయినేజీ వ్యవస్థతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఆధునికమైన డ్రయినేజీ వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో అన్నా అని పిలిచే, ప్రజల మనిషి అయిన ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తాడని ఆయన అన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల శాసన సభ్యులు రంజిత్ రెడ్డి, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీ, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ కుమార్ గెలుపు ఖాయం



- మాజీ సర్పంచ్ పాండు నాయక్

నవతెలంగాణ-మర్పల్లి

కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు ఖాయమని మర్పల్లి మాజీ సర్పంచ్ పాండు నాయక్, మాజీ ఎంపీటీసీ శేఖర్ యాదవ్, గోపాల్ నాయక్‌లు అన్నారు బుధవారం మండలంలోని కట్టెపాడ్ తండాలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ..ఇచ్చిన హామీల అమలులో తెలంగాణ ప్రభుత్వం విఫలమైనందున ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రసాద్ కుమార్ గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో పరశురాం విలేజ్ ప్రెసిడెంట్, ధర్మనాయక్, గోవర్ధన్ సేవాలాల్ సేన మర్పల్లి మండల ప్రెసిడెంట్, రమేష్, రమేష్ ఎస్టిసెల్ ప్రెసిడెంట్, నగేష్, తారా సింగ్, సంతోష్, గొల్ల నర్సింలు, రామచందర్, నారాయణ, శివాజీ తదితకులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభకు కదిలిన ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు



నవతెలంగాణ-తాండూర్ రూరల్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి అధ్యక్షతన బుధవారం ప్రజా ఆశీర్వాద సభ విలేమున్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి సీఎం కేసీఆర్ హాజరై ప్రసంగించారు. ప్రజా ఆశీర్వాద సభకు తాండూరు మండలం మల్కాపూర్, కోట బాస్‌పల్లి, జినుగుర్తి, అల్లాపూర్, అంతారం, గౌతాపూర్, చెంగోల్, సిరిగిరిపేట, వీరరెడ్డిపల్లి, పర్వతాపూర్, నారాయణపూర్, ఎల్మకన్నా, చన్‌గెస్ పూర్, తదితర గ్రామాల నుండి ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు బైకు, ఆటోలు బస్సులు, ర్యాలీలతో బయలుదేరారు.

ప్రజా ఆశీర్వాద సభ..!



- కేసీఆర్‌ను చూడడానికి సభా ప్రాంగణానికి తండపతండాలుగా జనం
- సీఎం రాకతో స్తంభించిన రహదారి





నవతెలంగాణ-దోమ

పరిగి పట్టణ కేంద్రంలో బుధవారం నిర్వహించిన కేసీఆర్ ఏలిప్యాడ్ దగ్గరికి 4 గంటల 42 నిమిషాలకు చేరుకోవడంతో మంత్రి మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే మహేష్ రెడ్డిలు శాలువా పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుండి బస్సులో సభ ప్రాంగణానికి బయలుదేరారు. హెలికా ప్టర్ దిగే స్థలానికి కార్యకర్తలు, ప్రజలు చూసేందుకు గంటల తరబడి నిల్చున్నారు. సభా ప్రాంగణానికి మహిళలు, యువకులు వేలాది మంది బారులు తీరారు.

'సీఎం రాకతో వాహన దారులకు ఇబ్బందులు'

సీఎం కేసీఆర్ హెలికాప్టర్ దిగిన ప్రాంతంలో పరిగి నుండి కొడంగల్ వెళ్లే ప్రధాన రోడ్డుపై వాహనదారులను 20 నిమిషాలు పోలీసులు నిలిపి యడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

ఎన్నికల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు

- ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హెూలీకేరీ
- వీడియో కాన్ఫరెన్స్‌లో

ఈ.సీ.ఐ. సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్

నవతెలంగాణ రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హెూలీకేరీ అన్నారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి బుధవారం న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం (ఈ.సీ.ఐ) సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్ జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలింగ్ నిర్వహణ కోసం చేపట్టిన చర్యలపై ఆయా జిల్లాల వారీగా కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ భారతి హెూలీకేరీ మాట్లాడుతూ కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేశామని, ఓటింగ్ వివరాలతో కూడిన స్లిప్పులు కూడా ఇప్పటికే జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల పరిధిలో పంపిణీ చేసినట్టు సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ దృష్టికి తెచ్చారు. పోలింగ్ నిర్వహణ కోసం ఈవీఎం బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, టెండర్ బ్యాలెట్ పేపర్ల



ముద్రణ పూర్తైందనీ, కమిషనింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు వీలుగా ఈ.సీ.ఐ.ఎల్ ఇంజినీర్ల బృందాలు జిల్లాకు చేరుకున్నాయని తెలిపారు. 80 ఏండ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన వికలాంగులను కలుపుకుని మొత్తం 1968 మంది ఓట్ ఫ్రమ్ హెూమ్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు అర్హులుగా గుర్తించి, వారి ఇండ్ల వద్దకే వెళ్లి వారి ఓటును స్వీకరించేందుకు వీలుగా ప్రత్యేక పోలింగ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి ఈ బృందాలు ఓట్ ఫ్రమ్ హెూమ్ ప్రక్రియ చేపట్టినట్టు వివరించారు. 21 వరకు 1792 మంది ఓటు హక్కు హెూమ్ ఓటింగ్ ద్వారా వినియోగించుకున్నారని, పోలీస్ సిబ్బంది 1520 మంది ఓటు హక్కు పోస్టల్ బాలెట్ ద్వారా వినియోగించుకున్నారనీ, ఈ.సీ నిబంధనలకు అనుగుణంగా పూర్తి గోప్యత పాటిస్తూ ఓటు సేకరణ నిర్వహించేలా బందోభస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. శిక్షణా కేంద్రాల వద్దే ఫెసిలిటేషన్ సెంటర్లను నెలకొల్పి పోలింగ్ విధుల్లో నియమించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలీసులు సహా ఇతర ఎన్నికల విధుల్లో నియమించిన సిబ్బంది కోసం రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను ఈ.సీ దృష్టికి తెచ్చేందుకు వీలుగా అందుబాటులోకి తెచ్చిన సీ.విజిల్ యాప్ గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ఆ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాల్సిందిగా ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. జిల్లాలో సీ.విజిల్ యాప్ ద్వారా 403 ఫిర్యాదులు అందాయని, మొత్తం ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలోనూ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సువిధ పోర్టల్ ద్వారా ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు తదితర వాటి కోసం వచ్చే దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ గడువులోపు అనుమతులు జారీ చేస్తున్నామన్నారు. పోలింగ్ నిర్వహణ కోసం రిసీవింగ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను నెలకొల్పి పక్కాగా ఏర్పాట్లు చేశామనీ, జిల్లాకు కేటాయించిన అధికారులు ఇప్పటికే ఆయా కేంద్రాలను సందర్శించారని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అంకితభావంతో కృషి చేయాలనీ ఈ.సీ.ఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, సీపీఓ దిలీప్ కుమార్, ఎన్నికల విభాగం సిబ్బంది సైదులు, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపాలి

- ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

నవతెలంగాణ-మంచాల

ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యేగా పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలి పించి అసెంబ్లీ పంపాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య పిలునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రభుత్వ బడ్జెట్‌పై, ప్రభుత్వ పథకాల పై, ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి ప్రశ్నించే గొంతుక పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీ పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గొరెంకల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిలివేరు రాజు, కసరమోనీ లింగం, కటికపల్లి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



80 సీట్లు తగ్గకుండా అధికారంలోకి రావడం ఖాయం





- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- సీఎల్ పీ నాయకులు బట్టి విక్రమార్క
- నాకు ఓటు వేస్తే మీ బిడ్డలకు బంగారు భవిష్యత్ ఇస్తాం : కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మహేశ్వరం, కందుకూరు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 80 సీట్లు తగ్గకుండా వస్తాయని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతుగా తుక్కుగూడ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మహేశ్వరం నియోజకవర్గం ఒక బలమైన నియోజకవర్గమనీ, ఇక్కడ కార్యకర్తలు రూపాయి రూపాయి పోగేసుకుని సబితమ్మను గెలిపిస్తే బీఆర్ఎస్ పార్టీలో చేరారని విమర్శించారు. ఈ పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఈ నియోజకవర్గంలో నిరుపేదలకు వేల ఎకరాల భూములు పేదలకు పంచితే, బీఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేట్ల పెద్దలతో చేతులు కలిపి, వారి





భూములు లాక్కు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధి .కారంలోకి రాగానే లాక్కున్న భుమలన్నింటినీ పేదలకు చెందేలా చేస్తామన్నారు. సేవకుడే నాయకుడు అనే సిద్ధాతంతో అబ్దుల్ కలాం బాటలో ప్రయాణిస్తున్న వ్యక్తిని మీకు శాసన సభ్యుడిగా ఎన్నికే అయితే ఈ ప్రాంతం మొత్తం అభివృద్ధి పథంలో ముందంజలో ఉంటుందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పదేండ్లుగా నియోజక వర్గానికి మంజూరైన నిధులు, ఖర్చయినా మొత్తానికి సంబంధించిన లెక్కలను బయటకు తీస్తామన్నారు. ప్రతి మహిళలకు రూ. 2500లు, యువతకు ఉద్యోగాలను కల్పిస్తామని, గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్ది, మహేశ్వరం పర్యాటక కేంద్రంగా మారుస్తామన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నాకొచ్చిన నెలసరి డబ్బులు వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకే ఇచ్చేస్తానని హామీనిచ్చారు. యువతకి ఆర్.టీ.ఐ. రాజకీయాలపై, రాజ్యాంగంపై చట్టపరమైన అవగాహన కల్పిస్తా మన్నారు. గ్రూప్స్, సివిల్స్ వంటి కాంపిటీటివ్ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే యువత కోసం ట్రైనింగ్ సెంటర్, డిజిటల్ లైబ్రరీస్, స్టడీ అవర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. నేను ఓటుకు, నోటును ఇవ్వను, మద్యం, బిరియానీ లు పంచను, నాకు ఓటు వేస్తే మీ బిడ్డలకు బంగారు భవిష్యత్ ఇస్తానని హామీనిచ్చారు. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటేసి, కాంగ్రెస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ అధ్యక్షులు రుద్రరాజు, డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డి, పారిజాత నరసింహ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, అమరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా పగడాల యాదయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలి

- అవినీతి పార్టీలను ఓడించాలి
- డిగ్రీలు, పేజీలు చేసినా యువతకు రానీ ఉద్యోగాలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. మధుసూదన్ రెడ్డి
- జోరుగా గ్రామాలలో సీపీఐ(ఎం) ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-యాచారం

పేద, నిరుపేదల పక్షాన ప్రశ్నించే ఎర్రజెండా అభ్యర్థికి ఓట్లేసి గెలిపించి అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. మధుసూదన్ రెడ్డి కోరారు. బుధవారం యాచారం మండల పరిధిలోని గున్‌గల్, గడ్డమల్లయ్య గూడ, చౌదర్పల్లి, యాచారం, మాల్, మొండిగౌరెల్లి గ్రామాల్లో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఓటర్లను ఆకర్షించే విధంగా పీఎన్ఎం కళాకారులు పాటలు పాడారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఫార్మా పేరుతో బీఆర్ఎస్ నాయకులు పేదల భూములను గుంజుకున్నారని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఉన్న పేదలకు ఇంటి స్థలం, ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే మస్కు నరసింహ హాయంలో గ్రామాల్లో ఎంతోమంది నిరుపేదలకు ఇంటి స్థలాలను పంచిన ఘనత ఎర్రజెండాకు ఉందని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే అండతో ఎక్కడున్నా అధికార పార్టీ నాయకులు పేదలకు చెందాల్సిన భూమిని ప్లాట్ల పేరుతో అమ్మేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు . కాంగ్రెస్ కూడా ఈ ప్రాంతంలో అదే తీరును అవలంభిస్తుందని విమర్శించారు. ఈ ప్రాంతంలో డిగ్రీలు, పేజీలు చేసిన కూడా యువతకు ఉద్యోగాలు రాలేదని, వారి జీవితాలతో చెలగాటమాడటం సరైంది కాదన్నారు. పేదలు, అణగారిన వర్గాల ప్రజలు, నిరుద్యోగ యువత ఆలోచించి సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యకు అధిక ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఓటర్లంతా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు అధిక సంఖ్యలో ఓట్లు వేసి , పగడాల యాదయ్యను అసెంబ్లీకి పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





అభివృద్ధికి పట్టం కట్టండి

- సర్పంచ్ వడ్డే తులసమ్మ బాలయ్య

నవతెలంగాణ-కొత్తూరు

అభివృద్ధికి పట్టం కట్టడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారని షాద్‌నగర్‌లో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గెలవడం ఖాయమని సిద్ధాపూర్ సర్పంచ్ వడ్డే తులసమ్మ బాలయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆమె సిద్ధాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు తదితర అంశాల పట్ల ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్నకు వచ్చే ఎన్నికలలో విజయం ఖాయమని తెలిపారు. తొమ్మిదిన్నర ఏండ్లలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. అభివృద్ధిని సాధించిన అంజన్నకు ముచ్చటగా మూడోసారి పట్టం కట్టేందుకు నియోజకవర్గ ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రెడ్యా నాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు వడ్డే మహేష్, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే పేదోడికి సొంత గూడు





- కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి
- ప్రచారంలో దూసుకుపోతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి
- ఆరు గ్యారంటీలకు ఆకర్షితులవుతున్న ప్రజానీకం

నవతెలంగాణ-ఆమనగల్

కాంగ్రెస్ హయాంలోనే పేదోడికి సొంత గూడు కల సాకారమైందని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని ముర్తూజపల్లి గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు కాంగ్రెస్ నాయకులు డప్పుల దర్వులతో మంగళహారతులతో ప్రచారానికి విచ్చేసిన కసిరెడ్డి నారాయణరెడ్డితో పాటు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తదితరులకు విజయ తిలకం దిద్దుతూ ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజలు అభివృద్ధి చెందాలనే ఎకైక లక్ష్యంతో సబండవర్గాల కోరిక మేరకు సోనియమ్మ ఇచ్చిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని తాగుబోతు రాష్ట్రంగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఇంటికొక ఉద్యోగం, నిరుద్యోగ భృతి తదితర హామీలు ఇచ్చి ఏరు దాటాక తెప్ప తగలేసినట్టు నిరుద్యోగ యువతను కేసీఆర్ నట్టేటా ముంచారని వారు విమర్శించారు. దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇండ్లు, దలిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు ఇలా చెప్పుకుంటూ పోతే వందల సంఖ్యలో ఇచ్చిన హామీల ఊసే ఎత్తని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలని ఓటర్లను వేడుకున్నారు. ప్రచారంలో భాగంగా ఆమనగల్ మున్సిపాలిటీకి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కసిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం కేశవులు, వస్పుల జంగయ్య, శ్రీధర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, ధనుంజయ్య, కాలే మల్లయ్య, ఖాదర్ ఖాద్రీ, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, పూసల సత్యం, యూత్ నాయకులు కృష్ణ నాయక్, వస్పుల శ్రీశైలం, కాలే నరసింహ, శివకుమార్, అలీం, వస్పుల శ్రీకాంత్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అధికార మార్పిడితోనే అభివృద్ధి : కసిరెడ్డి మాధవి నారాయణరెడ్డి

అధికార మార్పిడితోనే అభివృద్ధి జరుగుతుందని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి కసిరెడ్డి మాధవి రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపే లక్ష్యంగా ఆయన సతీమణి మాధవి రెడ్డి నియోజక వర్గంలో నిత్యం రెట్టింపు ఉత్సాహంతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. పదే పదే అధికారం కట్టబెట్టడం ద్వారా అహంకారం పెరిగి నియంత పాలనకు దారి తీస్తుందని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ నియోజకవర్గ ప్రజలే తమ కుటుంబ సభ్యులుగా భావించే తన భర్త కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా నిలిచి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను వేడుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన భవన కార్మిక సంఘం నాయకులు

నవతెలంగాణ-కొత్తూరు



భవన కార్మిక సంఘం నాయకులు బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు. కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన ఆ సంఘ నాయకులు కర్రోళ్ల నరసింహ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఆ పార్టీ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్ వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మహమ్మద్ జాఫర్, అల్లాడ యాదయ్య, కోటేశ్వరరావు, వెంకటేష్, ఐ శ్రీనివాస్, ఐ శ్రీనివాస్, కోటేశ్వరరావు, బిక్షపతి, రామచంద్రయ్య, ఏసు మేస్త్రి, యాదయ్య, బి.రాములు, వెంకటేష్, మస్తాన్, మేస్త్రి, రమేష్, రామచంద్రి, కొమరయ్యలు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జంగ గళ్ళ కృష్ణయ్య, కమ్మరి జనార్ధనచారి, గాలి గాని యాదయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో ప్రకాష్‌గౌడ్ గెలుపు ఖాయం

- అవగహన లేని ప్రతిపక్షాలను ఓడించాలి
- కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను నమ్మొదు
- అభివృద్ధిని చూసి మరోసారి గెలిపించాలి
- మున్సిపాలిటీలల్లో బీఆర్ఎస్ ప్రచారం
- గండిపేట్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహ

నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి టి. ప్రకాష్ గౌడ్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహ అన్నారు. బుధవారం గండిపేట్ మండలం నార్సింగి, మణికొండ, బండ్లగూడ మున్సిపాలిటీలో ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో ప్రచారం జోరుగా చేస్తున్నారు. మండల బీఆర్ఎస్ టీంతో కలిసి బూత్ స్థాయిలో ప్రచారం ముమ్మరం చేశారు. అభివృద్ధి చేసిన ప్రకాష్‌గౌడ్‌ను మరోసారి గెలిపించాలన్నారు. పాలనపై పట్టు అవగాహన లేని కాంగ్రెస్ అభ్యర్థిని, అభివృద్ధి చేయని బీజేపీ అభ్యర్థిని చిత్తుగా ఓడించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం అభ్యర్థులను అడ్రసు లేకుండ చేయాలన్నారు. కేసీఆర్ సర్కారుతోనే రాజేంద్రనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కేసీఆర్, కేటీఆర్ ఆధ్వర్యంలో నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించి మరింత అభివృద్ధి చేస్తామన్నారు. వట్టినాగులపల్లి గౌలిదొడ్డిల్లో చైర్‌పర్సన్ రేఖయాదగిరి, మాజీ ఎంపీటీసీ నాగేష్‌యాదవ్, ఉపాధ్యక్షులు బ్యాగరి విష్ణువర్ధన్, ఖానాపూర్‌లో మండలాధ్యక్షులు నర్సింహ, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, కోకాపేట్‌టలో కౌన్సిలర్ శివారెడ్డి, నాయకులు హరిశంకర్, మల్లేష్‌యాదవ్, మంచిరేవుల గ్రామంలో మార్కెట్ వైస్ చైర్మన్ మేకల ప్రవీణ్‌యాదవ్, సహకార సంఘం వైస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, నార్సింగిలో మహిళ అధ్యక్షురాలు పత్తి శోభరాణి, ఉపాధ్యక్షులు పత్తి రాజు, వైస్ చైర్మన్ వేంకటేష్‌యాదవ్, కౌన్సిలర్ పత్తి ప్రవీణ్‌కుమార్, నార్సింగి ఆరో వార్డులో మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహ, కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావ్ మణికొండలో మైనార్టీ అధ్యక్షులు ఎండీ బషీర్‌బాయ్, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, బండ్లగూడలో మేయర్ మహేందర్ గౌడ్, అధ్యక్షులు గోకరి సురేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్ సమక్షంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంల్లో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ప్రవీన్‌యాదవ్, నాగేష్‌యాదవ్, హరిశంకర్, పొన్న రమేషa, మహేష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, పత్తి రాజు, పత్తి శోభరాణి, గణేష్‌కుమార్, తలారి మల్లేష్, బ్యాగరి విష్ణువర్ధన్, పర్వేధ రాజు, బక్కని సాయికుమార్, వేణుగోపాల్‌రెడ్డి, రాజుకుమార్, ఫారుక్‌బాయ్, జితేందర్‌రెడ్డి, ప్రియాదర్శినీ, జయమ్మ, శ్రీరాములు, పత్తి ప్రవీన్‌కుమార్, మల్లేష్‌యాదవ్, విశ్వనాథ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మంచిరేవుల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు



ఖానాపూర్‌లో నర్సింహ, తలారి మల్లేష్ ప్రచారం



పుప్పాల్‌గూడ ప్రచారంలో ఎండీ బషీర్, మల్లేష్



ఖానాపూర్‌లో మాజీ సర్పంచుల ప్రచారం



మణికొండలో ఫ్లోర్ లీడర్ ఆర్‌కె, నాయకుల ప్రచారం



నార్సింగిలో మహిళా అధ్యక్షురాలు పత్తి శోభరాణి



నార్సింగిలో పెద్ద ఎత్తున్న ప్రచారం



వట్టినాగులపలిలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



నార్సింగిలో కౌన్సిలర్ పత్తి ప్రవీణ్‌కుమార్, జితేందర్ ప్రచారం



నార్సింగి 6వ వార్డులో పాల్గొన్న రామేశ్వరం నర్సింహ కౌన్సిలర్



అభివృద్ధిని చూసి అంజన్న ఆశీర్వదించండి

- మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్

నవతెలంగాణ-షాద్‌నగర్

అభివృద్ధిని చూసి అంజన్నను మరొకసారి ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజయ్య యాదవ్ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి షాద్‌నగర్‌ను అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. ఇంకా షాద్‌నగర్ అభివృద్ధి చెందాలంటే మళ్ళీ అంజన్ననే గెలవాలని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు చేగురి వేణుగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, బీఆర్ఎస్ యువ నాయకులు శ్రీశైలం, లంకాల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



రాములమ్మ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని బుధవారం గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన వడ్డే రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందింది. ఈ విషయం తెలుసుకొని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రేణు రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.3 వేలు అందజేశారు. కార్యక్రమంలో దామోదర్, రాజశేఖర్, అంజయ్య, మల్లేష్, రాములు, ఆంజనేయులు, శివ, రాహుల్, ఆంజనేయులు, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో బోదాస్ కృష్ణయ్య నివాసంలో అయ్యప్పస్వామి పూజా కార్యక్రమంలో అంగరంగ వైభవంగా మహోత్సవంలో బుధవారం ముఖ్య అతిథిగా మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ పాల్గొన్నారు. ప్రధాన అర్చకులు పంతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామివారి పూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లని చూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ జడ్పీటీసీ పద్మ నరసింహ, ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రాఘవేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, బీఆర్ఎస్ యువ నాయకుడు నరసింహ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మండల పరిధిలోని బుధవారం గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు డేరంగుల కృష్ణవేణి వెంకట్రాములు కుమారుడు శ్రీకాంత్ శుభకార్యం వేడుకలో మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ టీ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ఆశీర్వదించారు.

నవతెలంగాణ-తలకొండపల్లి





ఆశీర్వదించి అభివృద్ధికి సహకరించండి

- బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- నియోజకవర్గంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్

మరోసారి తనను ఆశీర్వదించి నియోజకవర్గం పూర్తిస్థాయి అభివృద్ధికి సహకరించాలని కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నియోజకవర్గంలోని యంగంపల్లి, జిల్లెల్ల, మార్చాల, జీడిపల్లి, ఎలికట్ట, సుద్దకల్ తదితర గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా సేవే పరమావధి భావించి 24 గంటలు నియోజకవర్గం అభివృద్ధి కోసం పని చేసే తనను మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను వేడుకున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి అందరు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, మహిళలు బతుకమ్మలు కోలాటాలతో జైపాల్ యాదవ్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా యాదవ సాంప్రదాయ పద్ధతిలో గొర్రె పిల్లను కానుకగా ఇచ్చి సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జైపాల్ యాదవ్ గెలుపుతోనే అభివృద్ధి

కడ్తాల్ జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్

జైపాల్ యాదవ్ గెలుపుతోనే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని న్యామతాపూర్, నాగిరెడ్డిగూడలో జైపాల్ యాదవ్‌కు మద్దతుగా స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం అలుపెరుగకుండా కృషి చేస్తున్న జైపాల్ యాదవ్‌ను మరోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను వేడుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల సంఘం కార్యదర్శి, రావిచేడ్ ఎంపీటీసీ సభ్యులు బొప్పిడి గోపాల్, సర్పంచ్లు రవీందర్ రెడ్డి, ముద్వెంటి సులోచన సాయిలు, నాయకులు బాచిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జమీర్, కృష్ణయ్య, జంగయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి
- చిన్నతుండ్ల నుంచి పలువురి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-యాచారం



ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి కోరారు. బుధవారం యాచారం మండల పరిధిలోని చిన్న తుండ్ల నుంచి పలువురు మల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యుడు నాగని యాదగిరి, ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, రావుల మహేందర్, బూదే రమేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం గడ్డమీద కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. పేదలకు ఇండ్లు, రేషన్ కార్డు, సంక్షేమ పథకాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొనేంటి భారతమ్మ ఈశ్వర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





సీపీఐ(ఎం) ప్రచార రథానికి విశేష స్పందన

- చౌదర్పల్లిలో తిలకంతో స్వాగతం పలికిన సీపీఐ(ఎం) శ్రేణులు
- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయ్యాని ప్రచారం
- షాపులో యజమానులు, బాటసారులను ఓటేయాలని కోరిన అభ్యర్థి పగడాల యాదయ్య

నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ముందుగా గడ్డమల్లయ్యగూడలో ప్రారంభమై గున్‌గల్, చౌదర్పల్లి, మొండి గౌరెల్లి, యాచారం, మొగుల్లవంపు, గాండ్లగూడ, తమ్మలోనిగూడ, మాల్, మంతన్ గౌరెల్లి గ్రామాల్లో సీపీఐ(ఎం) ఎన్నికల ప్రచారం జరిగింది. చౌదర్పల్లిలో సీపీఐ(ఎం) మహిళా శ్రేణులు అభ్యర్థి పగడాల యాదయ్యకు బొట్టు, హారతితో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ప్రచార ర్యాలీ నిర్వహించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయాలని కోరారు. డబ్బు, మద్య ప్రలోభాలను తిప్పి కొట్టి ఎర్ర జెండాకు మద్దతు తెలిపాలని కోరారు. వృద్ధుల నుంచి చిన్నారుల వరకు ఎర్రజెండాలు చేత బూని యాదయ్యకు మద్దతు తెలిపారు. సీపీఐ(ఎం) శ్రేణులు ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ ఓటేయాలని అభ్యర్థించారు. యాచారం, మాల్ కేంద్రంలో వాణిజ్య సముదాయాల యజమానులను పరిచయం చేసుకుని సీపీఐ(ఎం) నాయకులు ఓట్లు అడిగారు. అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు చేసిన ప్రజా పోరాటాలు, సాధించిన విజయాలు, వారు గ్రామాల్లో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. డబ్బు ప్రగల్భాలను ఓటర్లంతా తిప్పి కొట్టి ఎర్ర జెండా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి పగడాల యాదయ్యను ఎమ్మెల్యేగా గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆరు నెలలకోసారి జాబ్ క్యాలెండర్





- కేసీఆర్‌ను ఇంటికి పంపియండి
- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్
- కందుకూరులోఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-కందుకూరు

నిరుద్యోగుల ఉసురు తీసుకున్న కేసీఆర్‌ను ఇంటికి పంపించాలనీ బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. కందుకూరు మండలంలో బుధవారం గూడూరు, మాల గూడూరు, కటికపల్లి, అన్నోజిగూడ, ఎన్టీఆర్‌తండా, బేగరి కంచే, మీర్‌ఖాన్ పే ట, ఆకుల మైలారం, గుమ్మడవల్లి, గుమ్మడవెల్లి తండా, కొలను గూడా, జు బ్బార్ గూడా, తురక గూడా, బేగంపేట, రాచులూరు, బైరాగి గూడ గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయ న మాట్లాడుతూ యూపీఎస్సీ తరహాలో ఆరు నెలలకు ఒక సారి టీఎస్ ఎ ఎస్సీ తరహాలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు . డిగ్రీ ప్రొఫె షనల్ కోర్సులు చేరే విద్యార్థినీయులకు కేంద్ర ప్రభుత్వం సహాయ సహ కారాలు అందిస్తామన్నారు. వారికి వెయ్యి రూపాయల బోనస్‌తో మూడు వే ల ఒక వంద కనీస మద్దతు ధర, ఎరువులు ,విత్తనాలు ,కొనుగోలు చేసేందు కు రైతులకు 2500 పెట్టుబడి , పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇం డ్లు, పేద వారికి గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి పట్టాలు అందజేస్తామన్నారు. 10 లక్షల మంది మహిళలకు ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్ ముదిరాజు, ఎగిడి సత్త య్య, అశోక గౌడ్, ఎంపీపీ మంద జ్యోతి, కొత్తగూడ సర్పంచ్ సాదామల్లారెడ్డి, ఎంపీటీసీ బక్క మల్లేష్, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, సర్పంచ్ వసంత కృష్ణగౌడ్, సర్పంచ్‌గౌర ప్రభాకర్, ఎంపీటీసీ రేఖ బాబురావు, ఎంపీటీసీ బాలరాజు, హరి బాబు మహేందర్, మాజీ సర్పంచ్ పున్న భిక్షపతి, రాజేందర్‌రెడ్డి, అమరేందర్ రెడ్డి, అర్చన, వెంకన్న, సురేష్, మల్లేష్ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.





పరిగి పట్టణ కేంద్రంలోని జింఖానా గ్రౌండ్‌లో ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పరిగి

దోమలో జోరుగా బీఆర్ఎస్ ప్రచార హోరు





- ఉత్సాహంలో బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-దోమ

ఎన్నికలకు మరో వారం రోజుల గడువు ఉండ డంతో మండలంలో ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డీ, జడ్పీటీసీ నాగిరెడ్డి ఆయా గ్రామాల పార్టీ ముఖ్యులతో కలిసి రెండూ రోజులుగ నిర్వహించిన ఎన్నికల ప్రచా ర హోరు ఉత్సాహంతో ముందుకు నడుస్తుంది. మండల పరిధిలోని గుండాల నుండి ప్రారంభం చేసి న ప్రచార హోరు సోమ, మంగళ వారాల్లో దాదాపు 24 గ్రామ పంచాయతీలు పూర్తిచేశారు. ఏ గ్రామా నికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పట్టడంతో బీఅర్ఎస్ శ్రేణులుల్లో నూతన ఉత్సాహం కనబడుతుంది. ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డీ, జడ్పీటీసీ నాగిరెడ్డి స్తానిక నాయకులు రాష్ట్రంలో అమలు అవుతున్న వివి ధ రకాల సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించడంతో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో భారీగా ప్రజలు హాజరు అవుతున్నారు.

'కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మొద్దు"

కాంగ్రెస్ ఇస్తున్న కల్ల బొల్లి మాటలు ప్రజలు నమ్మొద్దు అని అభ్యర్థి మొదలు కోని కింది స్థాయి నాయకుల వరకు అదే నినాదం చేస్తుండడం పదేళ్ల క్రి తం కాంగ్రెస్ అధికారంలో ఉన్న పరిస్థితులు ఇప్పు డూ ఉన్న పరిస్థితులు ప్రజలకు వివరించారు.

'రైతుల్లో కరెంట్ చర్చ'

3,5 గంటల కరెంట్ చాలు అన్న కాంగ్రెస్ నాయకుల ప్రకటనలు అలాగే 10 అసుపర్ల మోటా ర్లు బిగించుకోవలని స్వయంగా పీసీసీ అధ్యక్షుడు చెప్పరాని వింటున్న వార్తల పట్ల రైతాంగ కాంగ్రెస్ వస్తె నిజంగానే కరెంట్ సమస్య వస్తుంది అని చర్చిం చి కోవడం కొసమెరుపు.

'మహేష్ అన్నాను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం'

మహేష్ రెడ్డి అన్నను అత్యధిక మెజార్టీతో గెలి పించుకుంటామని మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కె. రాజిరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు చేసిన అభి వృద్ధి పనులే మళ్లీ గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశా రు. గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ పార్టీ మేనిఫెస్టో పత్రాలను పంచుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు.

భారీ మెజారిటీతో మంచి రెడ్డి కిషన్ రెడ్డి గెలుపు తథ్యం



- దండెం రాంరెడ్డి

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

భారీ మెజారిటీతో ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుస్తున్నారని బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు దండెం రాంరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పెద్ద అంబర్ పేట, తట్టిఅన్నారం, ఆర్ కె నగర్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే చిరు వ్యాపారులైన కిరాణా దుకాణాదారులు, కూరగాయల విక్రయాదారులు, పండ్ల వ్యాపారులు,హొటల్స్ ఇలా పలువురిని కలిసి టిఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపు కోసం ఓటేయాలని అభ్యర్తించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా దండెం రాం రెడ్డి మాట్లాడుతూ నీతి, నిబద్ధతకు ప్రతిరూపం మంచిరెడ్డి కిషన్ రెడ్డి అని కొనియాడారు.15 సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేశారని, చేస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమాభివృ ద్ధి కి తనవంతు బాధ్యతగా తను కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని వదులుకొని మంచి రెడ్డి కిషన్ రెడ్డి నేతృత్వంలో మరింత అభివృద్ధి సాధికారిక సాధించుటకు బీఆర్ఎస్ లో చేరి, బీఆర్ఎస్ గెలుపు కోసం ముందడుగు వేయడం జరిగిందన్నారు. మంచి రెడ్డి కిషన్ రెడ్డి గెలిపించుటకు నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు అహర్నిశలు కష్టపడుతున్నారని వారిని బీఆర్ ఎస్ పార్టీ ఎల్లప్పుడూ భుజాన ఎత్తుకుంటుం దని అన్నారు. ఎవ్వరి ప్రలోభాలకు లోను కాకుండా ఓటర్లు సంక్షేమ అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞపి చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే 10 సంవత్సరాల అభివృద్ధి వెనకకు వెళ్తుందని అభి ప్రాయం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో కాంగ్రెస్ వస్తే మళ్ళీ మామూళ్ల దందా షురువు అవుతుందని అన్నారు.ఐదేండ్ల కు ఒక్కసారి వచ్చే వారిని నమ్మొద్దని , అభివృద్ధి చేసే నాయకుడుని ఎన్నుకోవాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాశం అర్చన దామోదర్, పరశురాం నాయక్ ,మాజీ కౌన్సిలర్ బాలకృష్ణ, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి సత్తార్ బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు అనంతుల వెంకటేశ్వర రెడ్డి, రావుల గోపాల్ గౌడ్, గడ్డం లింగయ్య, శేఖర్ జీ. వెంకటేష్ గౌడ్, రా ము, కర్ణాకర్, రవికాంత్, సురేష్, పరశురాం, బిక్షపతి, మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మ ధు, రాంబాబు, చెరుకూరు జగన్, మహిళా నాయకు రాలు చెరుకూరి రేణుక, నాగమ్మ ,నాగమణి స్థానిక బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'చట్టసభలలో బహుజనులకు ప్రాతినిధ్యం కావాలి'

నవతెలంగాణ-మియాపూర్

చట్టసభలో బహుజనుల ప్రాథమిథ్యం కావాలని ఎంసీపీఐయూ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి తుడుం అనిల్ ముదిరాజ్ అన్నారు. జనప్రియ అపార్ట్మెంట్స్, జనప్రియనగర్, సాయినగర్, ఓల్డ్ హాఫీజ్ పేట్ ఎన్ని కల ప్రచార పాదయాత్రను నిర్వహించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ.. 93 శాతం ఉన్న బ హుజన వర్గాలు చట్టసభలకు బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక సమన్యాయ సాధన కోసం బహుజన ప్రజానీకానికి భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు ద్వారా చట్టసభ లకు వెళ్లాలన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు అ యినా దేశం, రాష్ట్రంలో దొరల పాలన కొనసాగు తుందని, దోపిడి వర్గ పార్టీలు ప్రజలను ఇంకా మో సం చేస్తూ రాజకీయాలు చేస్తున్నాయన్నారు. కార్యక్ర మంలో ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య, రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె మురళి, గ్రేటర్ నాయకులు ఇ.దశరథ్ నాయక్ యార్లగడ్డ రాంబాబు పార్టీ నాయకులు జి శివాని, జయలక్ష్మి, గూడా లావణ్య రజిత, ఎండి సుల్తానా బేగం, శ్రీలత, రజియా వేగం, డి చందర్, నరసింహ, లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలిపించండి





- రోజురోజుకూ పెరుగుతున్న కారు గ్రాఫ్..
- సైనికుల్లా పని చేస్తున్న గులాబీ శ్రేణులు..
- ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-మంచాల

ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దాతపల్లి, చీదెడ్, రంగాపూర్, ఎల్లమ్మతండా, బోడకొండ గ్రామాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందడానికి, పేద ప్రజల జీవితాలను మార్చే విధంగా, అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా ఉందన్నారు. పదిహేనేండ్లుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్టు వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీ లబ్దిదారుడికీ నేరుగా అందిస్తున్నట్టు తెలిపారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు తనకు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ప్రతీ ఓటరు కారు గుర్తుకు ఓటేసి, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దండెం రాంరెడ్డి, మండల అధ్యక్షులు చీరాల రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ఎంపీపీ జాటోత్ నర్మదలచ్చిరాం, మండల ప్రధాన కార్యదర్శి కే.బహదూర్, పీఏసీఎస్ చైర్మెన్ బి.పుల్లారెడ్డి, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, చిందం రఘుపతి, పల్లె జంగారెడ్డి , పీఏసీఎస్ వైస్ చైర్మన్ బి.యాదయ్య, యువజన విభాగం మండలాధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గంట విజయ్, మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్, ఎంపీటీసీ నర్సింగ్ అనిత వెంకటేష్‌గౌడ్, వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే మహిళల అభివృద్ధి సాధ్యం

- చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి

నవతెలంగాణ-చేవెళ్ల

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే మహిళల అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మహిళా మండల ప్రధాన కార్యదర్శి సరిత అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని అయా గ్రామాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి మహిళలను హస్తం గుర్తుకే ఓటేసి, అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా భీంభరత్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు నెలకు రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, రైతు భరోసాతో రైతుకు ఎకరాకు ఏటా రూ.15వేలు, కౌలు రైతులకు వర్తింపు, రైతు కూలీకి ఏటా రూ. 12వేలు వరి ధాన్యానికి క్వింటాలకు రూ.500 బోనస్, చేయూత, నెలకు రూ. 4వేల ఫించన్, రూ. 10లక్షల ఆరోగ్యభీమా, యువ వికాసంతో కళాశాల విద్యార్థులకు రూ. 5 లక్షల సహాయం, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, ఉద్యమ కారులకు 250 గజాల స్థలం, గృహాజ్యోతి, ప్రతి ఇంటికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేయనున్నట్టు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలని కోరారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ



పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. మరో ఎనిమిది రోజులు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడితే ప్రజలకు, రైతులకు, నాయకులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు దవల్ గారి గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, లోంక శ్రీనివాస్, నర్సింలు, మాజీ ఎంపీటీసీ నరసింహరెడ్డి, పెంటయ్య గౌడ్, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు ప్రభాకర్, పాండు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పథకాల పేరుతో రాష్ట్రం అప్పుల పాలు

- బీఎస్పీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభ్యర్థి గొరిగే మల్లేశ్

నవతెలంగాణ-ఆదిభట్ల

ఉచిత పథకాలు ఇస్తాం అంటూనే పన్నుల రూపంలో డబ్బులు వసూళ్లు చేసి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తారని బీఎస్పీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొరిగే మల్లేశ్ అన్నారు. బుధవారం ఆదిభట్ల మున్సిపాల్టీ గ్రామాలు రాందాస్‌పల్లి, చింతపల్లిగూడ, కొంగర కలాన్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ మున్సిపల్ అధ్యక్షులు బంగారిగళ్ల మహేందర్ మాట్లాడుతూ పెట్రోలు, బస్‌చార్జీలు, పెంచి ప్రజలపై అధిక భారాన్ని మోపుతున్నారని అన్నారు. తొమిదిన్నర ఎండ్ల బీఆర్ఎస్ పాలనలతో ప్రజలు విసుగు చెందారని, త్వరలో బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఏనుగు గుర్తుపై ఓటు వేసి, ఎమ్మెల్యేగా గొరిగే మల్లేష్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ



కార్యక్రమలో ఈసీ రాష్ట్ర మెంబెర్ గ్యార జగన్, అసెంబ్లీ ఇన్‌చార్జి గొపగళ్ళ దాస్, జిల్లా మహిళా కన్వీనర్ కంబాలపల్లి శాంత, కోశాధికారి కొంద్రు రఘుపతి, అసెంబ్లీ మహిళా కన్వీనర్ నూకల అనిత, మంచాల మండలాధ్యక్షులు వంగేటి కృష్ణప్రసాద్, యాచారం మండల అధ్యక్షులు గోరెట్ కుమార్, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి పెద్ద ముత్తని గణేష్, ఆదిభట్ల మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి వాడల క్రాంతి కుమార్, జోగుస్వామి, యంజాల్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు మేతరీ కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ విశ్వ నగరంగా తీర్చిదిద్దే సత్తా ఒక సీఎం కేసీఆర్‌కే ఉంది

మంత్రి కేటీఆర్

రాజేంద్రనగర్‌లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-రాజేంద్రనగర్

హైదరాబాద్ విశ్వ నగరంగా తీర్చిదిద్దే సత్తా ఒక సీఎం కేసీఆర్‌కు మాత్రమే ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భారీ మెజార్టీతో గెలిపించాలని కాటేదాన్‌లో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రాజేందర్ నగర్ నియోజకవర్గంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మెట్రో రైలు పనులు ప్రారంభమయ్యాయని మొత్తం తొమ్మిది స్టేషన్లతో మెట్రో ట్రైన్ నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మెట్రో ట్రైన్ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత రూపురేఖలే పూర్తిగా మారిపోతాయని ఆయన అన్నారు. రాజేంద్రనగర్‌లో నూతన డ్రయినేజ్ నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి, పనులు చేయిస్తానని ఆయన అన్నారు. ఈ ప్రాంతానికి శాపంగా ఉన్న ట్రిబుల్ వన్ జీవో ను సీఎం కేసీఆర్ ఎత్తివేసారని ఇప్పుడు దానిని కూడా బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు చేసి అడ్డుకోవాలని చూస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ఏర్పడిన తర్వాత హైదరాబాద్‌లో సంపద సృష్టించి ఐటీ కంపెనీలను తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. హైదరాబాద్ బాగుండాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఆయన అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజల మనిషిని అనునిత్యం ప్రజల మధ్యలో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ఆయన ముందు వరుసలో ఉంటారని అన్నారు. కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పరిష్కరించారని తెలిపారు. నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలలో లక్షల రూపాయలు ప్రజలకు ఇప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని ఆయన అన్నారు. ఇటీవల మంజూరైన డబుల్ బెడ్ రూం ఇండ్లలో రానివారికి త్వర లోనే మంజూరు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి జరగాలంటే మళ్ళీ ప్రకాష్ గౌడ్ గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పి మోసపూరిత మాటలు నమ్మవద్దని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కళా కారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రచారంలో ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి, స్థానిక నాయకులు గణేష్ గుప్తా, వెంకటేష్ గౌడ్, మహేందర్, ప్రేమ్ దాస్ గౌడ్, జయమ్మ చంద్రారెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



యాచారం : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీపీఐ(ఎం) నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

